


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శనివారం 06-11-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 42 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## స్వాతంత్ర్య సమరయోధుల జీవితాల నుంచి

# యువత స్ఫూర్తి పొందాలి


- భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం స్వరాజ్య యోధులు తమ జీవితాలను త్యాగం చేశారు
- వివక్షలకు తావులేని సమాజ నిర్మాణమే వారికి అందించే నివాళి
- మనోబలాన్ని పెంచే మహోన్నత జీవన విధానమే ఆధ్యాత్మిక మార్గం
- ఆధ్యాత్మిక వేత్తలు ప్రజల్లోకి వెళ్లి వారిలో చైతన్యం తీసుకురావాలి
- విశ్వమంతా మన కుటుంబమే అనే వసుధైవ భావనను అవగతం చేసుకోవాలి
- మహిళా సాధికారత దిశగా సమాజం దృష్టికోణం మారాలి

**విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పూర్వ పీఠాధిపతి శ్రీ ఉమర్ అలీషా జీవిత చరిత్రను, పార్లమెంట్ ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి**



విశాఖపట్నం : స్వాతంత్ర్య ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల నుంచి భారతీయ యువత స్ఫూర్తి పొందాలని, తద్వారా నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. ఆ మహనీయుల కృషి చేసింది వారి కోసం కాదని, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసమని తెలిపారు. వివక్షలకు తావులేని

తరువాయి 2లో..




## సీఎం జగన్‌ని కలిసిన తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ అజేంద్ర బహదూర్‌సింగ్



అమరావతి: సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ అజేంద్ర బహదూర్‌సింగ్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 4న విశాఖలో జరిగే 'నేవీ డే' వేడుకలకు సీఎం వైఎస్ జగన్‌ను ఆహ్వానించారు. ఏపీ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ సిటీ పేరుతో ముంబైలో నావికాదళ యుద్ధనౌక ఐఎన్ఎస్ విశాఖపట్టణం త్వరలో ప్రారంభం కానున్నదని సీఎంకి వివరించారు. అనంతరం అజేంద్ర బహదూర్‌సింగ్‌ని సీఎం వైఎస్ జగన్ సన్మానించి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు. సీఎంని కలిసిన వారిలో నేవీ ఉన్నతాధికారులు కెప్టెన్ వీఎస్‌సీ రావు, కెప్టెన్ వికాస్ గుప్తా, సివిల్ మిలటరీ లైజన్ ఆఫీసర్ కమాండర్ సుజిత్ రెడ్డి, ఫ్లాగ్ లెఫ్టినెంట్ శివమ్ కందారి ఉన్నారు.



## కేదార్‌నాథ్‌లో ప్రధాని మోదీ

# ప్రత్యేక పూజలు



కేదార్‌నాథ్: దేవభూమి ఉత్తరాఖండ్‌లో పవిత్ర ఛార్‌దామ్ యాత్రల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది

తరువాయి 2లో..

## ముగిసిన స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలు ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది. ఎన్నికలు నిలిచిన 14 జెడ్పీటీసీ స్థానాలతోపాటు 176 ఎంపీటీసీ, 69 సర్పంచ్, 533 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

- గ్రామపంచాయతీల నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 9 చివరితేదీ.
- మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు: 8వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు
- పరిషత్ ఎన్నికలు: ఈ నెల 9న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఈ నెల 14న పంచాయతీ ఎన్నికలు నిర్వహణ, ఓట్ల లెక్కింపు జరగనుండగా.. ఈ నెల 15న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 17న వీటి కౌంటింగ్ జరగనుంది. ఈ నెల 16న పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 18న




కౌంటింగ్ జరగనుంది.

నెల్లూరు కార్పొరేషన్‌తో, 12 మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లోని 54 డివిజన్లు, 353 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అలాగే 7 కార్పొరేషన్‌లు, 13 మునిసిపాలిటీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల మరణంతో ఖాళీ అయిన స్థానాలకు.. ఈ ఏడాది మార్చిలో ఎన్నికలు జరగని డివిజన్లు, వార్డులకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు సంస్మరణ ఉత్సవాలు

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు సంస్మరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో ఆదిశంకరాచార్యులు సందర్శించిన 14 దేవాలయాల్లో సీఎం జగన్ ఆదేశాల మేరకు సంస్మరణ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై శుక్రవారం

తరువాయి 2లో..



## భూములమ్మి చెరకు రైతుల

# బకాయిలు చెల్లిస్తాం

### షుగర్ ఫ్యాక్టరీ, రైతుల మధ్య వివాదంపై మంత్రి బొత్స సమీక్ష

విజయనగరం: లచ్చయ్యపేట ఎన్‌సీఎస్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని రైతులు తిరగబడటంలో తప్పులేదని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నామని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటు యాజమాన్యం 2015 నుంచి ఇలాగే వ్యవహరిస్తోందని చెప్పారు. బకాయిలు చెల్లించకపోవడంతో చెరకు రైతులు మంగళవారం తీవ్ర ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. “2019లో రైతులకు ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.27కోట్లు బకాయి పడితే ఆర్.ఆర్.యాక్ట్ కింద 30ఎకరాలు అమ్మి బకాయిలు తీర్చాం. ప్రైవేటు యాజమాన్యంతో అప్రమత్తంగా ఉండాలని రైతులకు ఆనాడే చెప్పాను. షుగర్ ఫ్యాక్టరీ నుంచి దాదాపు రూ.10కోట్ల విలువైన 30వేల బస్తాల షుగర్‌ను స్వాధీనం చేసుకున్నాం. ప్రస్తుతం రూ.16కోట్ల బకాయిలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాటిని ఎలా తీర్చాలనేదానిపై చర్చించాం. షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఇంకా 24 ఎకరాలు ఉన్నాయి. ఆర్.ఆర్.యాక్ట్ కింద ఆ భూమిని కూడా త్వరలో అమ్మి రైతుల బకాయిలు చెల్లిస్తాం. దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశాం. రైతుల తొందరపడి మాట్లాడొద్దు. అధికారంలో లేని పార్టీల మాటలు వినొద్దు. మాది రైతు పక్ష పార్టీ.. వాళ్లకి మేలు చేసే కార్యక్రమాలే చేపడతాం. రాళ్లతో పోలీసులపై దాడి చేసినా వాళు సంయమనం పాటించారు. కమ్యూనిస్టు పార్టీ ప్రోద్బలం, తెదేపా అండతో పోలీసులపై తిరగబడేట్టు చేశారు. ఏదోవిధంగా ఆందోళన సృష్టించాలని ప్లాన్ చేశారు. ఇకపై అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు. షుగర్



ఫ్యాక్టరీ పరిధిలో 80 వేల టన్నుల చెరకు దిగుబడి వస్తుంది. ఆ పంట కొనుగోలు ఎక్కడ చేపట్టాలో ఆలోచిస్తున్నాం” అని మంత్రి చెప్పారు.

**అది తెదేపా రైతు పాదయాత్ర**

రాజధాని రైతులు చేపట్టిన పాదయాత్రపై బొత్స స్పందించారు. అది తెదేపా రైతు పాదయాత్ర అని ఎద్దేవా చేశారు. అమరావతి రైతులకు ప్రభుత్వం అన్నివిధాలుగా మేలు చేస్తోందన్నారు. రైతులకు కౌలు చెల్లించామని.. అలాంటప్పుడు పాదయాత్ర ఎందుకని మంత్రి ప్రశ్నించారు. అందుకే తెదేపా పాదయాత్ర అంటున్నానని చెప్పారు.



## స్వాతంత్ర్య సమరయోధుల జీవితాల నుంచి

# యువత స్ఫూర్తి పొందాలి





సమాజ నిర్మాణమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.

విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వకళాపరిషత్ కన్వెన్షన్ సెంటర్ లో శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పూర్వ పీఠాధిపతి శ్రీ ఉమర్ అలీషా గారి జీవిత చరిత్రను, పార్లమెంట్ ప్రసంగాల పుస్తకాలను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. 1885-1945 మధ్య కాలానికి చెందిన శ్రీ ఉమర్ అలీషా గారు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులన్న ఉపరాష్ట్రపతి, మహా పండింతుడు, మేధావి, బహు గ్రంథకర్త, మహావక్త అయిన శ్రీ అలీషా గారు అంగ్లేయుల కాలంలో కేంద్ర చట్టసభ సభ్యులుగా వారు సేవలందించారని తెలిపారు. స్వరాజ్యం కోసం తమ వాణిని చట్టసభల్లో బలంగా వినిపించిన శ్రీ అలీషా గారి చట్టసభల ప్రసంగాలను పుస్తకంగా తీసుకురావడం అభినందనీయమని తెలిపారు.

భరతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు చరిత్రలో ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారన్న ఉపరాష్ట్రపతి, తొలుత అక్షర జ్ఞానం కలిగిన చైతన్యవంత జనసముదాయం తమదైన పాత్రను పోషించేందుకు సిద్ధమైందని, వారి కృషి సామాన్య జనాలకు సైతం స్ఫూర్తిని పంచి స్వరాజ్య ఉద్యమం దిశగా నడిపిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సాహితీ, సేవా రంగాల్లో శ్రీ ఉమర్ అలీషా గారు తమదైన ముద్రను వేశారని తెలిపారు. సంస్కృతం, పారశీకం, తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచ్ భాషల్లో ప్రవేశం ఉన్న ఆయన అనేక పురాణేతిహాసాలను సైతం ఔపోసన పట్టారని ఉపరాష్ట్రపతి తెలిపారు. ఆధ్యాత్మిక మార్గం అంటే సేవా మార్గమే అని చాటిచెప్పిన మానవతావాదిగా శ్రీ అలీషా గారిని అభివర్ణించారు. సామాజిక చైతన్యం కోసమే గాక, మహిళా సాధికారత కోసం వారు కృషి చేశారని పేర్కొన్నారు.

స్వరాజ్యం సముపార్జించుకుని 75 సంవత్సరాల మైలురాయిని అధిగమిస్తున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం "ఆజాదీకా అమృత్ మహోత్సవ్" పేరిట గొప్ప ఉత్సవాలను సకల్పించడం అభినందనీయమన్న ఉపరాష్ట్రపతి, ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం స్వరాజ్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని ముందు తరాలకు అందించడమేనని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, ఆచార్య ఎన్జీ రంగా, తెన్నేటి విశ్వనాథం, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, భోగరాజు పట్టాభి సీతారామయ్య లాంటి మహనీయులతో పాటు ఎందరో మహిళామణులు ఉద్యమంలో పాల్గొన్నారన్న ఉపరాష్ట్రపతి విశాఖ జిల్లా నుంచి స్వరాజ్య ఉద్యమంలో పాల్గొన్న వీరనారీమణుల పేర్లను ప్రస్తావించారు. విస్మరించజాలని స్వాతంత్ర్య సమరయోధులు చరిత్రలో ఎందరో ఉన్నారని, వారి జీవితాలను యువతకు తెలియజేసేందుకు ఫేస్ బుక్ వేదికగా మనోగతం పేరిట వారి గురించి యువతకు తెలియజేసే ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు.ఆధ్యాత్మిక మార్గంలోని అంతరార్థం సేవామార్గమే అన్న ఉపరాష్ట్రపతి శ్రీ ఉమర్ అలీషా గారు ఈ స్ఫూర్తిని ఆచరణలో చూపించారని తెలిపారు. స్వీయ ఆధ్యాత్మిక మార్గం ద్వారా భగవంతుని ప్రేమను పొందడమే సూఫీ తత్వమన్న ఆయన, సర్వమతాలు ఇదే సిద్ధాంతాన్ని ప్రవచించాయని తెలిపారు. ఆధ్యాత్మికత అనేది సమాజ మేలును కాంక్షించేదిగా ఉండాలన్న ఉపరాష్ట్రపతి, ఆధ్యాత్మికవేత్తలు ప్రజల్లోకి వెళ్ళి, వారిలో చైతన్యం తీసుకువచ్చినప్పుడే గొప్ప కార్యాలు సాధించడం సాధ్యమౌతుందని సూచించారు. ఆధ్యాత్మికత, సేవ రెండూ వేరు వేరు కాదన్న ఆయన, ఆధ్యాత్మిక మార్గం అంటే పూజా విధానం కాదని, మనోబలాన్ని పెంచే మహోన్నత జీవన విధానమని తెలిపారు. మన విద్యుక్త ధర్మాన్ని త్రికరణశుద్ధిగా నిర్వహించడమే ఆధ్యాత్మిక చైతన్యమని పేర్కొన్నారు.

"ఎలాగైతే పొట్టులేని విత్తనం మొలకెత్తదో, అదే విధంగా సంఘటిత కృషి లేని ప్రయత్నాలు రాణించవు" అన్న తమ తాత గారి మాటలను ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, భారతీయులు బలంగా విశ్వసించిన వసుధైవ కుటుంబ భావన స్ఫూర్తి ఇదేనని తెలిపారు. నలుగురితో పంచుకోవడం, నలుగు సంక్షేమం పట్ల శ్రద్ధ వహించడం ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలన్న ఆయన, సామాజిక బాధ్యత ద్వారా మన సంపద గొప్పతనాన్ని సంతరించుకుంటుందని తెలిపారు. "లోకంలో ప్రతి ఒక్కరూ ఎప్పుడూ దాతలుగానే ఉండాలి. సహాయం చేయండి లేదా సేవ చేయండి లేదా మీరు ఇవ్వగలిగిన ఎంతటి చిన్న వస్తువునైనా ఇవ్వండి." అన్న వివేకానందుని మాటలను ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, సేవచేయడంలో చిన్న, పెద్ద అనే తేడా ఉండదని ఉద్బోధించారు.

మహిళలకు సమానమైన భాగస్వామ్యం కల్పించడం ద్వారానే వేగవంతమైన పురోగతి సాధ్యమౌతుందని విశ్వాసం వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి, స్వాతంత్ర్యానికి పూర్వమే శ్రీ ఉమర్ అలీషా గారు మహిళాభ్యుదయం కోసం కృషి చేశారని తెలిపారు. భారతీయ సంప్రదాయం స్త్రీలకు ఎంతో గౌరవాన్ని, ప్రాధాన్యతను ఇచ్చిందన్న ఆయన, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే ముందు మన మనసుల్లో మార్పు రావాలని సూచించారు. ఈ దిశగా సమాజం దృష్టి కోణం మారాలన్న ఉపరాష్ట్రపతి, మన సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని, వాటిలోని పరమార్థాన్ని అర్థం చేసుకుని, కాలానికి అనుగుణంగా కొన్ని మార్పులను స్వాగతించాలని, అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని సూచించారు. మహిళలు విద్యావంతులైనప్పుడు కుటుంబం అభివృద్ధి చెందుతుందన్న ఉపరాష్ట్రపతి, ఆర్థిక వ్యవస్థలో మహిళల తోడ్పాటు ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమౌతుందని పేర్కొన్నారు.

జాతీయ వాదాన్ని, సంఘసంస్కరణను బోధించిన శ్రీ ఉమర్ అలీషా గారి స్ఫూర్తితో శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి, ఈ సంస్థను ఆధ్యాత్మికంగానే గాక, సేవా మార్గంలోనూ మరింత ముందుకు తీసుకువెళుతున్న ప్రస్తుత పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా గారిని అభినందించారు. భవిష్యత్తులోనూ వారి సేవా కార్యక్రమాలు ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ప్రస్తుత పీఠాధిపతి డా. ఉమర్ అలీషా సభను ఉద్దేశించి మాట్లాడారు. ఉమర్ అలీషా సేవలను, కృషిని కొనియాడారు.

కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ప్రస్తుత పీఠాధిపతి డా. ఉమర్ అలీషా, ఎమ్మెల్సీలు మాధవ్, సురేష్ బాబు, మేయర్ జి. హరివెంకట కుమారి, ఆంధ్రా యూనివర్శిటీ వీసీ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి, సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ జీఎస్ఎన్ రాజు, పలువురు రచయితలు, భాషావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు సంస్మరణ ఉత్సవాలు




నిర్వహించిన ఉత్సవాల్లో దేవాదయశాఖ మంత్రి వెల్లంపల్లి? శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెల్లంపల్లి మాట్లాడుతూ.. 'జగద్గురు ఆదిశంకరాచార్యులు భగవత్ స్వరూపులు. కేదార్‌నాథ్‌లో ఆదిశంకరాచార్యుల సంస్మరణోత్సవాలను ప్రధాని మోదీ నిర్వహించడం సంతోషంగా ఉంది.

ఆయన సందర్శించిన పవిత్రస్థలాల్లో సంస్మరణ ఉత్సవాలు నిర్వహించాం. ఆదిశంకరాచార్యులు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో శ్రీచక్రం ప్రతిష్టించారు. అందుకే దుర్గమ్మ ఆలయంలో కూడా సంస్మరణోత్సవాన్ని నిర్వహించాము. సీఎం జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 14 ఆలయాల్లో ఆదిశంకరాచార్యుల సంస్మరణోత్సవాలను నిర్వహించాము. కేదార్‌నాథ్‌లో ప్రధాని నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేశాము. ఆదిశంకరాచార్యుల విశిష్టతను అందరికీ తెలియజేసేలా కార్యక్రమాన్ని చేపట్టిన ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు' అని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు.

## కేదార్‌నాథ్‌లో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు



గురువు శంకరాచార్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ ఉదయం దేహ్రాదూన్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ప్రధానికి ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్(రిటైర్డ్) గుర్మీత్ సింగ్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కేదార్‌నాథ్ చేరుకున్న మోదీ.. అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేదారీశ్వరుడికి హారతి సమర్పించారు. అనంతరం ఆది శంకరాచార్య సమాధి స్థలం వద్ద ఆది గురువు 12 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. 2013లో కేదార్‌నాథ్‌లో సంభవించిన వరదల ధాటికి ఆది శంకరాచార్య సమాధి కూడా ధ్వంసమైంది. దీంతో 2019లో ఈ సమాధి పునర్నిర్మాణంతో పాటు 12 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహ నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. 12 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ విగ్రహాన్ని ప్రధాని మోదీ నేడు ఆవిష్కరించారు. అనంతరం ఆదిగురువు ముందు కూర్చుని కొంతసేపు ధ్యానం చేశారు. పర్యటనలో భాగంగా కేదార్‌నాథ్ పరిసరప్రాంతాల్లో రూ.400కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సంబంధించి మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

## ఘనంగా నిత్య మహా అన్నసమారాధన





గాజువాక : స్టీల్ ప్లాంట్ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో నిత్య మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, విశిష్ట అతిధిగా విశాఖపట్నం స్మార్ట్ సిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు(జి .వి ) లు విచ్చేసి నిత్య మహా అన్నసమారాధన ప్రారంభించారు. ముందుగా అయ్యప్ప స్వామి వారికి నిర్వహించిన పంచామృత అభిషేకం కార్యక్రమంలో వారు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామివారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్తీకమాసంలో నిత్య అన్నదానం కార్యక్రమం చాలా పుణ్యమని కార్యక్రమం నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 66 వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, శ్రీనివాస్ లారీ ట్రాన్స్పోర్ట్ ఓనర్ మళ్ళా కుమార్, అయ్యప్ప స్వామి గుడి కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## జివిఎంసి ఉప ఎన్నికలకు 23 నామినేషన్లు

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 31, 61వ వార్డుల ఉప ఎన్నికలకు మొత్తము 23 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసే సమయానికి 31వ వార్డుకు 14 నామినేషన్లు, 61వ వార్డుకు 9 నామినేషన్లు దాఖలయ్యాయని ఆయా వార్డుల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. తేది.06.11.2021న నామేనేషన్ల పరిశీలన అని, నామినేషన్ల ఉపసంహరణకు గడువు తేది.08.11.2021న మధ్యాహ్నం 3 గంటలతో ముగియనున్నదని తెలిపారు.

## కుల మతాలకు అతీతంగా కపిలేశ్వరానంద స్వామి జీ పాదయాత్ర లో పాల్గొనాలి - కే.ఎన్.ఆర్ ఫౌండేషన్



గాజువాక : త్రిపురసుందరి పీఠాదిపతి శ్రీశ్రీ కపిళేశ్వరానంద స్వామీజీ వారు గ్రామ దేవతల ఆరాధన పై భక్తులకు అవగాహణ కల్పించడానికి పాదయాత్రను ఈ యేడాది వినాయకచవిత రోజున తీరప్రాంతం ఇచ్చారురంలో ప్రారంభించారు. సంవత్సరం పాటు రాష్ట్ర మంతా పర్యటించి వచ్చే ఏడాది వినాయకచవితి రోజున తడలో ముగియునున్నది. ఈ నేపథ్యంలో కే.ఎన్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో గాజువాకలో ఈ నెల 27వ తేదీ నుండి వచ్చే నెల 16వ తేదీ వరకు 20 రోజుల పాటు అన్ని గ్రామాలలో గల గ్రామదేవతల ఆలయాలను సందర్శిస్తూ పాదయాత్ర నిర్వహించనున్నారు. శుక్రవారం భారత మాత చిత్రపటానికి పూల మాలలు వేసి వందనాలు సమర్పించి కే ఎన్ ఆర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పార్టీలకు ప్రాంతాలకు కుల మతాలకు అతీతంగా భక్తులు అందరూ పాల్గొనవలసినదిగా కోరారు. లోక కళ్యాణార్ధం స్వామీజీ శ్రీశ్రీ కపిళేశ్వరానంద స్వామీజీ వారు ప్రతిరోజు ఒక గ్రామదేవత ఆలయంలో పూజలు హెూమాలను కే ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పేర్ల వెంకటేశ్ , గురునాథం,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ ఆడిన ఎమ్మెల్యే ఆర్కే రోజా



చిత్తూరు 8: రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను నగిరి ఎమ్మెల్యే ఆర్కే రోజా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడిన రోజా క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. కాగా, నవంబర్ 17న రోజా పుట్టినరోజును పురస్కరించుకుని 'రోజా ఛారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా నగరి డిగ్రీ కళాశాలోని క్రీడా మైదానంలో 'స్పోర్ట్స్ మీట్' నిర్వహిస్తున్నారు.

నవంబర్ 1 నుంచి 16 వరకు ఈ క్రీడా పోటీలు కొనసాగనున్నాయి. వడమాలపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ మీట్‌కి సంబంధించి కమిటీ సభ్యులు, వాలీబాల్, స్పోర్ట్స్ ఇన్‌చార్జిలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు క్రీడా ఉత్సవాలలో పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ ను కోరిన మహిళలు

# మూడు రోజులలో పరిష్కరిస్తాం

### సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి హామీ



పాడేరు : ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ దారెల గ్రామంలో గత వారం రోజులుగా మంచినీటి మోటార్ కలిసి పోవటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నామని వెంటనే మంచి నీటి ఏర్పాటు చేయాలని మహిళలు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామిను కోరారు ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయితీ నిధులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అయినప్పటికీ పంచాయితీలో అనేక గ్రామాలలో మంచినీటి సమస్యలు అప్పు చేసి సమస్యలు పరిష్కారానికి నేటి వరకు పూర్తి చేశామని ప్రభుత్వ అసమర్థత పాలనా వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారనీ మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ, సి సి రోడ్లు,మెటల్ రోడ్లు, బిటి రోడ్లు పింఛన్లు అనేక సమస్యలు ప్రభుత్వ అసమర్థత విధానాల వల్ల కనీసం పంచాయితీ నిధులు విడుదల చేయకుండా జాప్యం చేస్తుందని పంచాయితీ నిధులతో పాటు మండల పరిషత్ నిధులు కూడా ప్రిజింగ్ లో ఉంటే అభివృద్ధి ఎలా చేస్తారని ప్రభు త్వం అనాలోచిత విధానం వల్ల అభివృధి కుంటుపడుతుందని ఇప్పటికైనా స్పందించి...

నిధులు విడుదల చేయాలన్నారు దారెల గ్రామంలో మోటార్ మూడు రోజులలో పరిష్కరిస్తామని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మహిళలు హామీ ఇచ్చారు,

# వైకాపా 61వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థిగా

## కొణతాల రాధ నామినేషన్



ములగాడ : పశ్చిమ నియోజక వర్గం జీవీఎంసీ 61వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా కొణతాల రాధా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. గత జీవీఎంసీ ఎన్నికలలో పారిశ్రామిక ప్రాంతం ఏడు వార్డ్ ల వైకాపా ఇంచార్జ్ దాడి సత్యనారాయణ సతీమణి సూర్యకుమారి కార్పొరేటర్ అభ్యర్థి గా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం ఆమె గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఖాళీ అయినా స్థానం భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 15వ తేదీన కార్పొరేటర్ ఎన్నిక నిర్వహిస్తు న్నట్టు నోటిఫికేషన్ విడుదల కావడంతో వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి గా మృతిచెందిన కార్పొరేటర్ దాడి సూర్యకుమారి కుమార్తె కొణతాల రాధ పోటీ చేసేందుకు నామినేషన్ వేశారు. ఆమె నగర వైకాపా అధ్యక్షులు వంశీ కృష్ణ యాదవ్ తో పాటు పారిశ్రామిక ప్రాంతానికి చెందిన 45 58 59 60 61 62 వ వార్డ్ ల కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, 7వార్డ్ ల ఇంచార్జ్ డిపో సత్యన్నారాయణ, నాయకులు పిలక రామ్మోహన్ రెడ్డి , గులిగిందాల కృష్ణ, పుర్రె సురేష్ యాదవ్, చట్టి నూకరాజు, కార్యకర్తలు, అభిమానులు, వార్డ్ ప్రజలతో భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్ళి జీవీఎంసీ జోన్ 5కార్యాలయంలోని ఎనన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

# వైఎస్ఆర్ సంపూర్ణ పోషణతో గర్భిణీలకు మెరుగైన ఆరోగ్యం

### సర్పంచ్ కూండ్రపు విమలనాయుడు




అచ్యుతాపురం : గర్భిణిలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలనే సీఎం జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం అమలు చేశారని సర్పంచ్ కూండ్రపు విమల నాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ గర్భిణీలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషకా హారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు పేద మహిళల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అంగన్వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ఒరియా బ్రాహ్మణుల పిక్నిక్ జయప్రదం చేయండి



మధురవాడ: ఒరియా బ్రాహ్మణుల ఐక్యతను చాటి చెప్పేలా ఈ నెల 7 వ తారీఖున కార్తీకమాస వనభోజన పిక్నిక్ ను నిర్వహించ నున్నట్లు ఒరియా బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం మధురవాడ శిల్పారామంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒడిస్సా గజపతి రాజుల పరిపాలన కాలం నుంచి ఇప్పటివరకు విశాఖపట్నం లో స్థిరపడిన ఒరియా బ్రాహ్మణుల సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు అసోసియేషన్ అండగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నవంబర్ 7వ తేదీన ఆదివారం ఉదయం 9 నుంచి 5:30 వరకు అరిలోవ ప్రాంతంలో ఉన్న ముడసర్లోవ పార్కు లో కార్తీకమాస వనభోజన పిక్నిక్ ను నిర్వ హించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పిక్నిక్ కు ఒరియా బ్రాహ్మణ కుటుంబాలతో హాజరై జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులతో పాటు రాష్ట్ర ఒరియా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శివాజీ పాణిగ్రాహి అలాగే బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మెన్ సీతంరాజు సుధాకర్, ఎన్.ఐ.ఎఫ్.ఎస్. సీ.ఈ.వో. సునీల్ మహంతి ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరియా బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలుపాత్రో, జనరల్ సెక్రెటరీ రాజు నారాయణ, నరేష్ పాత్రో, నర్సింగ్ సాహూ,బలరాంపాడి, శ్రీనివాస్ పాత్రో,మురళిసాహూ, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తల్లి ఆలయ నిర్మాణానికి

### ప్రముఖ పారిశ్రామిక వేత్త బోకం శ్రీనివాస్ లక్ష రూపాయలు విరాళము



సబ్బవరం : మండలంలోని అమ్మృతపురం గ్రామం అమృత పురం గ్రామ దేవత అయిన బంగారు తల్లి ఆలయ పునర్ని ర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త అయిన బోకం శ్రీనివాస్ లక్ష రూపాయలు శుక్రవారం మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు, సర్పంచ్ బోకం స్వామినాయుడు చేతుల మీదుగా అమృతపురం గ్రామ పెద్దలకు అందజేశారు ఈ సందర్భంగా బోకం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు అని అన్నారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీ రామారావు మాట్లాడుతూ బోకం శ్రీనివాస్ అమృత పురం గ్రామంలో వెలిసిన బంగారు తల్లి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరావు ఎస్ సన్యాసినాయుడు గండి రమణ బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రేఖవానిపాలెం పంచాయితీ సర్పంచ్

## అభ్యర్థులు నామినేషన్



భీమునిపట్నం : భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయితీ సర్పంచ్ అభ్యర్థులు వై.సి.పీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి గా సమ్మిడి శ్రీనివాసరావు, టి.డీ.పి మద్దతులో సర్పంచ్ అభ్యర్థి గా యర బాల సత్యనారాయణ, బి.జే.పి మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి గా రేఖ రేణుక, జనసేన మద్దతు తో సర్పంచ్ అభ్యర్థి గా గుడివాడ కిరణ్ కుమార్ లు అలాగే నాలుగు పార్టీల నుంచి శుక్రవారం ఎలక్షన్ ఆఫీసర్ ఓ మహేష్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నుంచి భీమిలి ఎంపిపి వాసు రాజు, భాస్కర్ రెడ్డి, టీడీపీ నుంచి భీమిలి నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ,జనసేన నుంచి పి.సందీప్, బిజేపి నుంచి నియోజక వర్గ కో ఆర్డినేటర్ కె.రామునాయుడు ,భీమిలి మరియు తగరపువలస మండల అధ్యక్షుడు కంటుభుక్త. సునీత, శీరపు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు కాల్ లెటర్లు



విశాఖపట్నం జిల్లా(నర్సీపట్నం) : అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారికి ఈ నెల 10 వ తేదిన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని నర్సీపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జి వి రమణ తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు నర్సీపట్నం నందు అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు 06. 11. 2021 న ఉదయం 10 గంటలకు ఐ.సి. డి.యస్ కార్యా లయము నందు కాల్ లెటర్స్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తో కార్యాలయమునకు హాజరు కావాలని తెలిపారు. ఈనెల 10 వ తేదీన 10 గంటల నుండి ఆర్డీవో కార్యాలయము లో ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ కి ఒరిజినల్ సర్టిఫికెట్లు తో హాజరు కావాలని ఆమె కోరారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

**Short Tender Notice No.43/2021-22/EE-VIII/DB, Dt:02-11-2021**

Number of works : 15, Value of works : **Rs.227.45 Lakhs**
Tender Opening Date : **02-11-2021**
Closing Date : **09-11-2021**
Further details at **http://www.tender.apeprocurement.gov.in**
**O/o the EE-VIII Cell No.9912349454** Executive Engineer- VIII

**In the Hon'ble court of the II Addl. Senior Civil Judge at Visakhapatnam.**
**E.P. 106/2021 IN O.S. 206/2019**

Between :-
**V.Satya Seshagiri** ...D.Hr
And
**I.Mani Prasad & other** ...J.Dr

**NOTICE**

**To**
**JDR-2**
**Ishram Swetha**
D/o.I.Mani Prasad
Flat No.304, R.K Towers
Krishna Gardens, Dabagardens
Visakhapatnam.

పై నెంబరు అమలును, యిందలి E.P షెడ్యూలు ఆస్థి Delivery (Order 21 Rule 35) నిమిత్తం దాఖలు చేయగా యిందలి JDR2 అయిన మీకు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే 30-11-2021 దీకి** వాయిదా అయి వున్నది. కావున **తే30-11-2021 దీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మానించడమగును.

By Court Order
**L.Satyanarayana**
Advocate
Ramachandra Residency
D.No.10-4-20, Ramnagar,
Visakhapatnam.

Visakhapatnam
Dt : 05-11-2021

**IN THE HON'BLE COURT OF THE FAMILY JUDGE cum V ADDL. DISTRICT JUDGE, AT : VISAKHAPATNAM**
**F.C.O.P.1884/2019**

**Between :**
**Ankemreddy Sathi Babu ... Petitioner**
**And**
**1. Ankemreddy Madhavi**
**2. K.Pydi Naidu ... Respondents**

**NOTICE**

**To,**
**Respondent No.2 :**
**K. Pydi Naidu, S/o. Appala Naidu,**
**Hindu, aged 32 years,**
**R/at. Joganpalem Village, K.Kotapadu Mandal,**
**Visakhapatnam District.**

Please take notice that the above F.C.O.P.1884/2019 filed by the petitioner against the respondents for divorce under section 13(1) (i-b) of Hindu Marriage Act., and the matter stands posted to **24-11-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-11-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

**(By Order of the Hon'ble Court)**

**Y.V.V.S.N LAW CHAMBERS**
**G. RAVI KUMAR**
Advocate
# 33-12-50, Allipuram, Visakhapatnam.
**Cell: 9848191525 / 9293808414**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.P.15/2021**

**Between :**
**Sri. Sampangi Venkata Rao ...Petitioner**
**And**
**Smt. Ikram Lakshmi and 6 others ...Respondents**
**NOTICE**
**To,**
**Respondent No.5 :**
**Sri Konala Sivananda Reddy,** S/o.Not ascertained,
Hindu, aged 35 years, Business,
R/at. D.No. M215/G-75, Chaitanya Nagar,
Maddilapalem, KRM Colony, Visakhapatnam-530013.

Please take notice that the above I.P.15/2021 filed by Sri. Sampangi Venkata Rao against you stands posted to **01-12-2021** for your notice and appearance. So you are hereby informed to appear before the Hon'ble II Addl. Senior Civil Judge Court at Visakhapatnam on **01-12-2021 at 10:30 A.M.** in person or through an Advocate otherwise an ex-parte order will be passed against you.

**(By Order of the Hon'ble II Addl. Senior Civil Judge, at Visakhapatnam)**

**BEVARA SATYANARAYANA**
**BEVARA (K) DEEPTHI SREE**
Advocates
# 48-5-52, Sri Nagar, Visakhapatnam.
**Cell: 9440527406**

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**E.P.45/2020 in D.R.No.186/2017**

**Between :**
**M/s. Usha Bala Chits Private Limited,**
**Rep. by its Foreman, Sri Ch. Sudhakara Rao ... Decree Holder**
**And**
**Smt. Vadakkekara Kunjunny Satya Bhama and others ... Judgment Debtors**

**NOTICE**

**To,**
**J.Dr. No: 2**
**Sri Avanur Sankunny Gopala Krishnan,**
S/o. Sri A.S. Sankunny, 303/b, Sector-07,
Ukkunagaram, Visakhapatnam, Working as AGM(E),
Employee No.119436, WRM Department,
Visakhapatnam Steel Plant, Visakhapatnam.

Take notice that, the above named Decree Holder has instituted the above Execution Petition of award passed by Deputy Registrar Chits/Arbitrator, Visakhapatnam against you and others for recovery of sum of **Rs.2,35,325/-(Rupees : Two Lakhs thirty five thousand three hundred and twenty five only)** with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the E.P.45/2020 in D.R.No.186/2017 on **02-12-2021 at 10:30 A.M.** In default of your appearance on that day the E.P. will be heard and determined in your absence basing on the material available in the court.

**U.S.V. PRASAD, P.SUKUMAR RAO**
**& L. HARI KRISHNA**
**Advocates,**
**Dondaparthi Bazaar Road,**
**Visakhapatnam-16,Cell: 9866022537.**

# విజయభాను సంపాదకీయం

## మహిళపై వివక్షకు విద్యయే విరుగుడు

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవ నీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

# 61వ వార్డ్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిగా

## మహమ్మద్ రజియా బేగం నామినేషన్



ములగాడ : పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61వ వార్డు కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిగా మహ్మద్ రజియా బేగం శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. గత జీవీఎంసీ ఎన్నికలలో కార్పొరేటర్గా ఎన్నికైన దాడి సూర్యకుమారి గుండెపోటుతో మృతి చెందారు.

దీంతో ఖాళీ అయినా స్థానం భర్తి చేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 15వ తేదీన కార్పొరేటర్ ఎన్నిక నిర్వహిస్తున్నట్టు నోటిఫికేషన్ విడుదల కావడంతో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి గా మహమ్మద్ రజియా బేగం పోటీ చేసేందుకు నామినేషన్ వేశారు.

ఆమె పశ్చిమ నియోజవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కోటేశ్వర రావు పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన 45, 58 59 60 61 62 వార్డ్ లకు చెందిన కాంగ్రెస్ నాయకులు సరిపల్లి మరియ దాసు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు షరీఫ్ కార్యకర్తలు, అభిమానులు, వార్డ్ ప్రజలతో భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్ళి జీవీఎంసీ జోన్ 5కార్యాలయం లోని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

# విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ ప్రదర్శన

## 31వ ఎస్ఎఫ్ఐ మహా ప్రదర్శన




పాడేరు : విద్యార్థినీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం దిశగా ఎస్ఎఫ్ఐ మహా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.ఎఫ్.ఐ 31వ మహా ప్రదర్శన కార్యక్రమంలో శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల నుండి ఐటీడీఏ వరకు మహా ప్రదర్శన కార్యక్రమాన్ని వేలాది మంది విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం విశాఖ మన్యంలో మూసివేసిన 139 ప్రాథమిక పాఠశాలలో పునరుద్ధరించాలని జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని, స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని పాడేరు ఐటీడీఏ పరిధిలో బీఈడీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి మెరుగైన విద్య అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభువు, రాజశేఖర్, పృథ్వి ,వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఎం జిల్లా మహాసభను జయప్రదం చేయండి



అరకు : పాడేరులో ఈ నెల 27, 28 తేదీలో జరిగే సీపీఎం 23వ జిల్లా మహాసభ జయప్రదం చేయాలని మండలంలో గడప గడప ప్రచార గోడ పత్రికలను గిరిజన సంఘం కార్యాలయంలో ఆవిష్క రించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, మహాసభలో ఆదివాసి ఉద్యోగ సమస్యలు, జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ, అటవీ భూమి పట్టాలు, గిరిజన ప్రాంత సమగ్ర అభివద్ధి, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, ప్రభుత్వా రంగ సంస్థల ప్రైవేటీకరణ, గిరిజన ప్రాంతాల్లో చట్టాల పరిరక్షణ, భవిష్యత్ పోరాటాలపై మహాసభలో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు, మండల నాయకులు పొద్దు బాలదేవ్, పాంగి రామన్న పాల్గొన్నారు.

చింతపల్లి:ఈ నెల 27, 28 తేదీల్లో పాడేరులో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజరు కోరారు. మహా సభల గోడపత్రికలను ఆవిష్కరించారు.

# కవి సమయం

## 'నిషేధం – నిశ్శబ్దం'

జౌరారా సిద్ధూ! ఓరేరే సిద్ధూ
వినరా! .. వినరా సిద్ధూ!
ఈ సింగినాదం... సింధిద్గం
వినరా!.. వినరా సిద్ధూ
సిద్ధూ.. సిద్ధూ... సిద్ధూ!
ధూమపాన నిషేధపు చమక్కులు
వినార!.. వినార సిద్ధూ!
పొగాకు పండించేవాడికి లేదంటరా!
నిషేధం... సిద్ధూ!
...॥జౌ॥
పొగాకు సంబంధిత పదార్థాలు
అమ్మోవారికి లేదంటరా!
నిషేధం.. సిద్ధూ!
ధూమపానం పదార్థాలు సేవించే వారికి
ఉందంటరా!
నిషేధం... సిద్ధూ!
రైల్లో.. బస్సుల్లో పొగాకు పదార్థాలు
సేవించరారంటరా

నిషేధం... సిద్ధూ!
బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగరాదంటరా!
నిషేధం.. సిద్ధూ!
...॥జౌ॥
బ హిరంగ ప్రదేశాలలో
పొగత్రాగరాదంటరా!
నిషేధం... సిద్ధూ!
పొగ త్రాగాలనుకుంటే;
లేవంట్రిన్‌లలో తల్పులు బడాయించి
త్రాగి - తాగి రక్తం క్రక్కి...
క్రక్కి చచ్చినా తప్పా!
నీలాంటి పొగ త్రాగే సిద్ధు లేదందరు చచ్చినా
తప్పా
పొగాకు నిషేధం లేదు రా సిద్ధూ!
ఇది ఓ జనాభా నియంత్రణే సిద్ధూ!
ప్రభుత్వ జనాభా నిండేదెలా సిద్ధూ!
...॥జౌ॥

# పంచాంగం

| మాసం : కార్తీకం; తిథి : విదియ రా.10.57; అనూరాధ రా.3.39; వ.ఉ.9.00 ల 10.29. | శనివారం 06-11-2021 |
| --- | --- |

**మేషం** : ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. గతంలో మిమ్ములను విమర్శించిన వారే మీ సహాయం అర్థిస్తారు. పెద్ద హోదాలో ఉన్నవారికి పర్యటనలు అధికమవుతాయి. **వృషభం** : దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి. కొన్ని విషయాల్లో మీరెంత తెలివిగా వ్యవహరించినా ఫలితాలు భిన్నంగానే ఉంటాయి. **మిథునం** : మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పు లు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి. **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి. **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. **ధనుస్సు** : బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది. **మకరం** : వ్యవహారానుకూలత, నూతన కార్యాములకు శ్రీకారం చుడతారు. ధైర్యంగా ముందుకు వెళతారు. నూతన పరిచయాలు వలన లాభం కలుగును. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు, మీ మాట లెక్కచేయకుండుట, శరీర అలసట, అధిక ధనవ్యయాలు, వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. **మీనం** :యశోభూషణ ప్రాప్తి, నూతన పరిచయాలు లాభించును. శుభమూలక ధనవ్యయం, విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తి, ధైర్యంతో కూడిన పనులు చేస్తారు.



# లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

## సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంతాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. గంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

# పార్టీ పటిష్టతకు కృషి చేయండి

## - మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్



పాడేరు : అనంతగిరి మండలం గుమ్మకొట పంచాయతీకి చెందిన యువకులతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సమావేశం అయారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు యువకులు కృషి చేయాలని అలాగే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాలోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత యువకులదేనాని చదువుకున్న యువతకు ఉద్యోగ అవకా శాలు ఏమీ లేదని అభివృద్ధి సున్యమని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత పెరిగిందని ప్రజా సమస్యల పోరాటానికి ప్రజలకు సిద్ధం చేయాలనీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ యువకులకు దశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర మహేష్, గొండ రామకృష్ణ, పూజారి సోములు,శోభ సతీష్ రాజు, సుర్ర వెంకటేష్, సుకురు మహేష్, బొంతు చిన్నారావు, సిల్పజన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యదేవుని సన్నిధిలో

# 'ఆది శంకరాచార్యులు' వారికి పూజలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో కళా వేదిక నందు శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకుడు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ "శ్రీ ఆది శంకరాచార్యులు" వారి చిత్రపటం శ్రీ రామాలయం కు ఎదురుగా ఉన్న శ్రీ స్వామివారి కళావేదిక వద్ద కు తోడ్కొని వచ్చి సింహాసనం పై ఆసీనులు గావించి ఉదయం 9-30 ని.ల నుండి 11.00 గంటల వరకు శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యులు వారి పూజ వేద పండితులు, అర్చక స్వాములతో వైభవంగా నిర్వహించి,శ్రీ ఆది శంకరాచార్యులు వారి జీవిత చరిత్ర గురించి,వారు నిర్వహించిన అద్భుతమైన కార్యక్రమాలు గురించి భక్తులకు తెలిసే విధంగా ప్రవచనాలు చెప్పించినారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు,వేద పండితులు అర్చకులు బ్రహ్మశ్రీ చామర్తి. కన్నబాబు,ముత్య సత్యనారాయణ, పాలంకి. పట్టాభిరామ మూర్తి మరియు సూపరింటెండెంట్లు కోటమర్తి. సతీష్ బలువు.సత్య శ్రీనివాస్,టెంపుల్ ఇన్స్పెక్టర్ అడ్డాల.గోవింద మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్



పరవాడ : పరవాడ మండలం వెన్నలపాలెం కళ్యాణమండపం నందు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు , సచివాలయం సిబ్బంది మరియూ వాలంటీర్ ల తో విస్తృత స్థాయి సమీక్ష సమావేశంశుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ హజరైన్నారు.ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో గల సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో కలిసి పని చేయాలని అధికారులకు సృష్టమైన ఆదేశాలు జారీచేశారు.. సచివాలయ వ్యవస్థ మరియు వాలంటీర్ వ్యవస్థలో లోపాలను సరిచేసుకోవాలని సూచించారు.. అర్హుల అందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలియజేసారు... విధుల్లో అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు... ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , పరవాడ వైస్ ఎం.పి. పి బంధం నాగేశ్వరరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పరవాడ మండల గల సర్పంచ్ లు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు,గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను, పెద ముసిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు,పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు, కన్నూరు సర్పంచ్ గొల్లివిల్లి కృష్ణవేణి, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రాపు వరలక్ష్మి సీతారామయ్య, పేదమూషిడివాడ కన్నూరు ఎం.పి.టి.సి గొల్లివిల్లి శ్రీనివాస్, ముత్యాలమ్మపాలెం ఎంపీటీసీ అరిజిల్లి దేవి రవి, తిక్కవాన్నిపాలెం ఎంపీటీసీ సురాడ బంగారు రాజు,పెదముషిడివాడ ఎంపిటిసి అభ్యర్థి నందవరపు శ్రీను, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణబాబు, వాడచీపురిపల్లి 1 మరియు 2ఎంపీటీసి లు బూస అప్పలరాజు ,గెడ్డం పుష్ప చందరవు, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, వాడచీపురుపల్లి వై.సి.పి కన్వీనర్ కూండ్రపు తాతాజి , పైల సత్యనారాయణ(బొబ్బిలి), బొద్దపు రమణ, బుగిడి గోవింద్, పరవాడ ఎంపిడిఒ హేమ సుందరరావు, పరవాడ తహసీల్దార్ బి.వీ రాణి మరియు వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ కి దూరంగా ఉండండి

## పరివర్తన కార్యక్రమంలో పాఠశాల విద్యార్ధులతో ఏఎస్‌పి, పి.జగదీష్







పాడేరు: నవంబర్.5 స్థానిక ఏఎస్‌పి, పి.జగదీష్ ఆధ్వర్యంలో తలరసింగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులతో పరివర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో, ఏవోబీ సరిహద్దులలో పండిస్తున్న గంజాయి నిర్మూలించాలని జిల్లా ఎస్ పి కృష్ణారావు ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్ధులకు గంజాయి పంట సాగు అక్రమ రవాణాపై అవగాహన కల్పించి గిరిజన ప్రాంతంలో గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పరివర్తన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీలో దశాబ్దాలుగా గంజాయి సాగు జరుగుతున్న గిరిజనులు దాని వల్ల లాభం పొందిన దేమీ లేదని అన్నారు. గిరిజనులు అవగాహన కలిగి అధిక లాభాలు వచ్చే వాణిజ్య పంటలు వేసుకొని లాభాలు పొందాలని,ఐటీడీఏ ,పోలీస్ శాఖ సంయుక్తంగా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ గంజాయి సాగు రవాణా వల్ల గిరిజన యువతీ యువకులు జైలు పాలై భవిష్యత్తు ను పూర్తిగా నాశనం చేసుకుంటున్నారని యువత గంజాయికి ,డ్రగ్స్ కు దూరంగా ఉంటూ విద్య లో నైపుణ్యం పెంపొందించుకొని అభివృద్ధి సాధించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తమ గ్రామాలలో తమ తల్లిదండ్రులకు గంజాయి సాగు, అక్రమ రవాణా పట్ల కలిగే నష్టాలను తెలియజేయాలన్నారు. విద్యార్ధులతో నో టు గంజాయి అనే పేరు కనిపించేలా మైదానంలో నిల్చో పెట్టారు. గంజాయి నిర్మూలన పై విద్యార్థులు స్లోగన్స్ ఇచ్చారు. అనంతరం పోలీస్ అధికారులు విద్యార్ధులకు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సి ఐ ,బి సుధాకర్, ఎస్ ఐ లు జి లక్ష్మణ్ రావు, టి రవి కుమార్, కళాశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే విషయంలో రాష్ట్రం కూడా పునరాలోచించాలి

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం : కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించడంతో పెట్రోల్ పై 5 రూపాయలు, డీజిల్ పై 10 రూపాయలు తగ్గిం చడం అభినందించ వలసిన విషయమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. కరోనా సమయంలో రోజు రోజుకు పెరుగుతున్న ఇంధనం ఛార్జీలతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారని అన్నారు. ప్రజల బాధలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఒక మెట్టు దిగివచ్చి పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ రూ. 5 నుండి 10 రూపాయలు తగ్గించడం అభినందవలసిన విషయమని గంటా నూకరాజు అన్నారు. అదే విధంగా రాష్ట్రాలు కూడా కొంతమేరకు తగ్గించినట్లయితే బాగుంటుందని కేంద్రం సూచించిందని గంటా నూకరాజు అన్నారు. కేంద్రం సూచనలను దృష్టిలో పెట్టుకొని దేశంలో 9 రాష్ట్రాలు వారికున్న పరిధిని బట్టి తగ్గించాయని, కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు తగ్గించలేదని గంటా నూకరాజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచిం చాలని అన్నారు. అదేవిధంగా నిత్యం వాడే వంట గ్యాస్ ధరలు కూడా ఎవరూ ఊహించని విధంగా పెరిగాయని, దీనితో సామాన్యులు దగ్గర నుండి ప్రతీ ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందువలన కేంద్ర ప్రభుత్వం స్పందించి వంట గ్యాస్ ధరలను కూడా అదుపులో పెట్టాలని సూచించారు. ప్రజలకు చేదోడువాదోడుగా ఉండవలసిన ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా అయితే అర్థం చేసుకుని పెట్రోల్, డీజిల్ ధరలపై వ్యాట్ తగ్గించే ప్రయత్నం చేసాయో అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా అదనంగా పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ల పై కూడా ధరలను తగించే విధంగా తగు చర్యలను తీసుకోవాలని గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల తరపున విజ్ఞప్తి చేశారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి వాల్ పోస్టర్ అవిష్కరణ

## ముఖ్య అతిథిగా సిఐ పెదిరెడ్ల ఈశ్వరరావు హాజరు




పరవాడ : గ్రేటర్ విశాఖ 79 వ వార్డు లంకెలపాలెం కూడలిలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి 8వ వార్షికోత్సవం పోస్టరును గురువారం పరవాడ సీఐ పెది రెడ్ల ఈశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ నెల 13 ,14,15 తేదీల్లో ఆలయం వద్ద 8 వ వార్షికోత్సవం సంబరాలు లకు సంబంధించిన వివరాలతో ఉన్న ఈ పోస్టర్ ను సిఐ ఆలయం వద్ద కమిటీ వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ నెల 13 ,14 15 తేదీల్లో ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు హెూమములు, శ్రీ సీతా రాముల వారి కళ్యాణం ,భారీ ఊరేగింపు అదేవిధంగా నవంబర్ 16 మంగళవారం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరపడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాసరావు, అన్నపూర్ణ శేఖర్ రెడ్డి , యలమర్తి బుజ్జి,తురసాల నర్సింగ్ రావు, రాఘవాపురపు శ్రీనివాస్ కుమార్, బలివాడ మహేశ్వరరావు ,సాలాపు వెంకట అప్పారావు, మేడి శెట్టి దుర్గారావు, పున్నాన వాసు, బొక్కా మురళీకృష్ణ, ఏలూరి రామా రావు, యర్రా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రహదారికీ ఇరువైపులా గల ముళ్ళతుప్పలు తొలగించండి

## వాడచీపురుపల్లి పంచాయితీకి ఎంపిటిసి బూస విజ్ఞప్తి







పరవాడ : పరవాడ మండలము వాడచీపురుపల్లి పంచాయితీలో గల పొలిపల్లి జంక్షన్ నుండి గొరుసువానిపాలెం గ్రామానికి వెళ్ళే రహదారికి ఇరువైపులా పెద్దపెద్ద ముళ్ళతుప్పలు పెరిగిఉన్నాయి అనీ వాటిని వెంటనే తొలిగించాలానీ వాడచీపురుపల్లి ఎంపిటిసి సభ్యులు బూసఅప్పలరాజు పంచాయితీ పాలకవర్గానికి విజ్ఞప్తి చేసారు. గతంలో జరిగిన గ్రామసభలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించామానీ అన్నారు. కానీ గ్రామసభ జరిగి నెలలు గడిచిన పలితం శూన్యమనీ అన్నారు. ఈతుప్పలు పెరగడము వలన అటునుంచి ఇటునుంచి ద్వీచక్రవాహనాలు తరుచూ ఈమలుపు వద్ద ప్రమాదానికి గురుఅవుతున్నాయనీ అన్నారు. ఈముళ్ళ తుప్పలు వలన దోమలు బెడద ఎక్కువై డెంగ్యూ జ్వరాలు సంబవించే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయనీ అన్నారు. ఇటువలే డెంగ్యూ జ్వరముతో ఒక వాలెంటరీ కూడా వాడచీపురుపల్లి పంచాయితీ పరిధిలో మృతి చెందారు అని ఎంపిటిసి బూసఅప్పలరాజు తెలిపారు. ఇప్పటికైనా పంచాయితీ పాలకవర్గం మరియు సంబందిత అదికార్లు స్పందించి రహదారి ఇరువైపులా ఉన్న ముళ్ళతుప్పలను తొలిగించాలనీ అలాగే డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలానీ ఈ సందర్భంగా ఎంపిటీసి బూస అప్పలరాజు కోరారు.

## జివియంసి కమిషనర్ ను కలిసిన రౌతు శ్రీనువాస్



పరవాడ : జివియంసి కమిషనర్ లక్ష్మిశను శుక్రవారము 79వవార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్ మర్యాదపూర్వకంగా కలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరము దుశ్శాలువాతో కమిషనర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా 79వ వార్డులో గల సమస్యలు వివరించారు.



గౌరవనీయులు జివిఎంసి కమిషనర్ లక్షీషాను ముప్పైఎనిమిదో వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహాచారి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి వార్డు అభివృద్ధి గురించి విన్నవిస్తూ ఆహ్వానించడం జరిగింది.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువై యున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నే శ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11 గం.లకు పూర్ణహుతి గావిం చారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో చల్లపల్లి ప్రసాద్ శర్మ, చిట్టెం వాసు, చిట్టెం నగేష్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏసి రమేష్, ఆలయ సూపరిం టెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదములు అందజేశారు.

## పెట్రోల్ డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వ్యాట్ ను వెంటనే తగ్గించాలి



గాజువాక : పెట్రోల్ , డీజిల్ , పై రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వ్యాట్ ను వెంటనే తగ్గించాలని గాజువాక టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదుల శ్రీనువాస్, తమ్మిన విజయకుమార్, చెరుకూరి నాగేశ్వర్రావు మహమ్మద్ ముర్తజా, లెనిన్బాబు, పల్లా పెంటారావు, టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 7వ వార్డ్ అభివృద్ధికి సహకారం అందించండి



మధురవాడ : మహా విశాఖ 7 వ వార్డ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కార్పొరేటర్ మంగమ్మ జీవీఎంసీ కమిషనర్ ని కోరారు.నూతనంగా జీవీఎంసీ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన జి.లక్ష్మిషాను ఆ వార్డు కార్పొరేటర్ దంపతులు పిళ్లా మంగమ్మ వెంకటరావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో నిధులు విడుదల చేసి అన్ని విధాలా వార్డ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## శ్రీ కనకమాలక్ష్మి వారి దేవస్థానము నందు శ్రీ శంకరా చార్యుల వారికి పూజా కార్యక్రమం



విశాఖపట్నం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు నేడు అన్ని దేవస్థానముల నందు శ్రీ శంకరాచార్య స్వామి వారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నేడు శ్రీ కనకమాలక్ష్మి వారి దేవస్థానము నందు శ్రీ శంకరా చార్యుల వారికి పూజా కార్యక్రమం నిర్వర్తించుట జరిగినది.

కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా శ్రీ అమ్మవారి దేవస్థానం లోనూ మరియు దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము లోనూ కార్తీ గా ఆకాశ దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణా ధికారి వారు మరియు సహాయ కార్య నిర్వాహణాధికారి వారు దేవస్థానం వేద పండితులు అర్చకులు భక్తులు పాల్గొనడం జరిగినది.

## గాజువాక వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 'దీపావళి' వేడుకలు



గాజువాక : పాతగాజువాక కృష్ణ మందిరం కళ్యాణమండంలో గాజువాక వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "దీపావళి" సంబరాలు అంబరన్నాంటాయి. గురువారం జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశిష్ట అతిధులుగా మాజీ ఎమ్మెల్యే గురుమూర్తి రెడ్డిగారు, సౌత్ ఏసీపీ డా. రాజ్ కమల్ , కార్పోరేటర్ భూపతిరాజు సుజాత, గాజువాక లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సి ఐలు మల్లేశ్వర్రావు, ప్రసాద్ , క్షత్రియ బేరి సంపాదకులు భూపతిరాజు శ్రీనివాస్ రాజు , ఉరుకూటి అప్పారావు, రెడ్డి జగ్నాధం పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ సోదరులందర్కి ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి అభివృద్ధిలో భాగస్వాములౌతున్న జర్నలిస్ట్ లను అభినందించారు. జర్నలిస్ట్ ల సమస్యలను త్వరలో పరిష్కరించే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్ట్ లు నిస్వార్థంగా సేవాలాందించినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాకలో ప్రెస్ క్లబ్ సమస్యను అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గాజువాక జర్నలిస్ట్ ల ఇళ్ళ సమస్యను రెండు సార్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆ సమస్యను కూడా పూర్తి చేస్తామని హామీచ్చారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ గాజువాక జర్నలిస్ట్ లు నాకుటుంబ సభ్యులుగా భావిస్తున్నానన్నారు. వారికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఏసిపి డా. రాజ్ కమల్ , సిఐలు మల్లేశ్వర్రావు, ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మీడియా ప్రతినిధులపై నమ్మకం కలిగి ఉంటారని అలాగే ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వం పరిష్కరించే దిశగా ఉండే కధనాలకు మంచి ఆధరణ ఉంటుందని దీన్ని మీడియా ప్రతినిధులు గుర్తించాలని కోరారు. కార్పొరేటర్ భూపతిరాజు సుజాత మాట్లాడుతూ కరోనా సమయంలో మీడియా సోదరులు మృతి చెందడం బాధా కరమని వాళ్ళకి అండగా నేను నిలవడం చాలా ఆనందంగా ఉందని, సోదరులకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుంటామని హామీచ్చారు.

క్షత్రియభేరీ ఎడిటర్ భూపతిరాజు శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ అందరు ఐక్యంగా ఉండాలని మీడియా ప్రతినిధులకు అనేక సమస్యలు ఉన్నాయని వాళ్ళకి అండగా ధైర్యంగా ఉంటామన్నారు. మాజీ కార్పొరేటర్ ఉరూకూటి అప్పారావు మాట్లాడుతూ గాజువాక మీడియా సోదరులతో చాలా ఏళ్ళగా మంచి బంధం ఉందని, అందరు బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. రెడ్డి జగ్నాధం మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు సమాజం ముందు ఉంచే గాజువాక మీడియా సోదరులకు దన్యవాదములని, మంచి కార్యక్రమానికి ఆహ్వానించిన సోదరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మొట్ట మొదటి కార్యక్రమం అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా జరగడం పట్ల సభ్యులందరు ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం అతిధులు చేతులు మీదుగా సభ్యులందర్కి కృతజ్ఞతలు తెల్పుతూ దీపావళి క్రాకర్స్, మిఠాయిలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో గాజువాక వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు లీడర్ సన్యాసి రావు, అంధ్రజ్యోతి నారాయణ, గిరి, ఆంధ్ర భూమి ప్రసాద్, మనం కృష్ణ శ్రీ, తిలక్, విజయభాను రాజు, కలం పోరాటం వాసు, రామచంద్ర రావు, సుధాకర్, సాక్షి శశి, ఈనాడు రాజు, సీవీఆర్ సంతోష్, సమాచారం రాంబాబు, శ్రీ ఛానల్ శ్రీను, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతనోత్తేజంతో పనిచేయండి


### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కుమార్

దేవరాపల్లి : గ్రామాల్లో కార్యకర్తలు నూతనోత్తేజంతో పనిచేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ కుమార్ సూచించారు. పెదనదిపల్లి, ఎం.అలమండ, రైవాడ గ్రామాల్లో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాలన్న సంకల్పంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఎన్నో ఆశలు కలిగించి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మోసాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో

నాయకులు రెడ్డి రాము, సన్యాసినాయుడు, కె.లక్ష్మిగణపతి, లెక్కల సత్యనారాయణ, పోతల పాత్రునాయుడు, చల్లా నానాజీ, పోడెల బుజ్జి, రామలింగస్వామి, జి.అర్జున పాల్గొన్నారు.

## వివేకానంద అనాధ ఆశ్రమంలో.. అంబరాన్నంటిన.. దీపావళి సంబరాలు..

### అనాధల కళ్లలో.. 'దీపావళి సంతోష కాంతులు'...



విశాఖపట్నం : వన్‌టౌన్‌లో ఉన్న వివేకానంద అనాధ ఆశ్రమంలో.. దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.. అనాధల కళ్ళల్లో.."దీపావళి సంతోష కాంతులు" మిరుమిట్లు గొలిపాయి.. మతాబులు, కాకరపువ్వొత్తులు, చిచ్చుబుడ్లు ఉత్సాహంగా కాలుస్తూ..చిన్న పిల్లల్లా.. మారిపోయి.. ఆనంద సాగరంలో మునిగి పోయారు. అంతకముందు..లక్ష్మీ దేవికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆశ్రమం అంతటా దీపాలు వెలిగించారు. దీపాల కాంతుల్లో.. వారి నయనాలు..తారల్లా.. దే దీప్యమైన కాంతులను విరజిమ్మాయి.

## పౌష్టికాహారంతో రక్త హీనతను అధిగమించవచ్చు



గాజువాక : మహిళలలో సగానికి పైగా రక్తసీనత తో బాధపడుతున్నారని, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి పౌష్టికాహారమే మార్గమని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన 'పౌష్టికాహార ప్రదర్శన' ను ఆమె సందర్శించి మాట్లాడుతూ - విద్యార్థినులు సంతులిత ఆహారం గురించి తెలుసుకొని, రక్తహీనతను అగమించి, రక్తదానాన్ని చేసే స్థితికి రావాలని అన్నారు. ప్రదర్శ నను ప్రారంభించిన జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జినిస్ మాట్లాడుతూ - పౌష్టికాహారం కావాలంటే ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టాలనే భావన మూఢ నమ్మకమని, అతి తక్కువ ధరలలో లభించే ఆకు కురలు, కాయగూరలలో పోషకాలు ఉన్నాయని అన్నారు. ప్రతి రోజు కోడి గుడ్డు, పాలు, పండ్ల, నిమ్మ కాయలు, ఉసిరి కాయలు మన ఆహారంలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. అప్పుడే ఆరోగ్యవంతమైన జీవిత పొందవచ్చు నని అన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయదేవి, అంజలి దేవి, సంధ్య అద్యాపకులు నదియ, పద్మజు, కళ్యాణి, అంకిత, నర్సింగ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నేరడి బ్యారేజ్ సాధకుడు సీఎం జగన్

## - చంద్రబాబులో చిత్తశుద్ధి ఉందా? - నిలకడ లేని పవన్ కళ్యాణ్
## - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : సిక్కోలు ప్రాంత రైతులకు మేలు చేసే విధంగా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డంకులు అధిగమించడంలో విశేష కృషి చేసిన సీఎం జగన్మోహనరెడ్డి కార్యసాధకునిగా నిలిచారని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళంలోని జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రకరకాల నాటకాలతో ప్రజల్ని మభ్యపెట్టారన్నారు. వైఎస్ఆర్సీపీ విజయం సాధించి సీఎంగా జగన్ ప్రామాణస్వీకారం చేసిన నాటి నుంచీ నేటి వరకూ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల సాధనే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ఇప్పటికే రూ15000 కోట్ల రూపాయలను సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశారన్నారు. వంశధార ఫేజ్ 2- స్టేజ్ 2లో కీలకమైన నేరడి బ్యారేజ్ పూర్తయితే 2.50లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, దాని సాధనకు సీఎం వైఎస్ జగన్ నడుం బిగించారన్నారు. గతంలో ఒడిసా సీఎం నవీన్ పట్నాయకు ఇదే విషయంపై లేఖరాసిన జగన్ ఈనెల 9న భువనేశ్వర్లో ఆయనతో భేటీ అవుతున్నారని అన్నారు. ఆ రాష్ట్రం తో ఉన్న జలవివాదాలన్నీ పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డిని చూసి పచ్చపార్టీ చంద్రబాబునాయుడుకు మరింతగా కళ్లు పచ్చగా మారిపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు సీఎం జగన్ పట్ల చూపిస్తున్న ఆదరణని చూసి చంద్రబాబుకు మతి చెడిందన్నారు. చంద్రబాబు, అతని అనుచరుల్లో చిత్తశుద్ధి అనేది ఏమైనా ఉంటే ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలన్నారు. కుటిల పన్నాగాలు, విషపు ప్రచారాతలో, అబద్దాలరాతల ఎల్లో పత్రికలు, టీవీ ఛానళ్లని అడ్డం పెట్టుకుని ఆడుతున్న కపటనాటకాలను ఈ రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. సీఎం జగన్ ను ప్రజలు తమ గుండెల్లో పదిలంగా దాచుకున్నారని, ఇలాంటి చంద్రబాబులు ఎందరొచ్చినా ఆయనని ప్రజాభిమానం నుంచి వేరు చేయలేరన్నారు. బిజేపీతో అంటకాగే జనసేన పవన్ కళ్యాణ్ తన నిలకడ లేని మాటలతో నవ్వుల పాలవుతున్నారని అన్నారు. బిజెపికి, టీడీపీకి తొత్తుగా స్థిరపడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకమంటూ కొత్త నాటకానికి తెరలేపారన్నారు.

అసలు ఆయన ఏం మాట్లాడుతుంటారో తెలియని ఆయోమయంలో ఉన్నారని అన్నారు. అందువల్లే ప్రజలు 2019 ఎన్నికల్లో ఒకచోట కూడా గెలిపించలేదంటే ఎంత వ్యతిరేకత అతనిపై ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ చంద్రబాబు వ్యవహారశైలి అపరిచితునిలా మారిందన్నారు. వయసు పెరుగుతుంటే వృద్ధాప్యానికితోడు మతి చెడిపోవడం వల్ల ఆయన పిచ్చిపట్టినట్టు మాట్లాడుతున్నారని బిజెపికి అంటకాగే పవన్ కళ్యా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకణకు కారకులు ఎవరో తెలియదా? ఎందుకు ఈ నిష్ప్రయోజన నాటకాలు..ఎవరిని తప్పుదోవ పట్టించడానికి? అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇలాంటి పనికిమాలిన ప్రతిపక్షాలు ప్రజలకు సమస్యగా మారాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కళింగకోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎంవీ పద్మావతి, పార్టీ నాయకులు శిమ్మ రాజశేఖర్, ఎన్ని ధనుంజయరావు, చౌదరి సతీష్, టి.కామేశ్వరి, సుగుణరెడ్డి, సురంగి మోహనరావు, పైడి రవి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మైలపిల్లి మహాలక్ష్మి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగు శారద తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర అభివృద్ధి పై జివియంసి కమిషనర్ లక్ష్మీశా కు వినతిపత్రం అందజేసిన కె కె రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు శుక్రవారం జీవీఎంసీ కమీషనర్ లక్ష్మీశా ను కలసి నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల పలు అభివృద్ధి పనులు, రోడ్లు, డ్రైనేజీలు, కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు నిర్మాణం, కమ్యూనిటీ హాల్స్, అంగనవాడి భవనాలు, పార్క్స్ అభివృద్ధి చేయాలని కోరారు.

# పార్టీలకతీతంగా కలసి పని చేద్దాం - పురోగతి సాధిద్దాం పిలుపునిచ్చిన స్పీకర్ తమ్మినేని

శ్రీకాకుళం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు పార్టీలకతీతంగా పనిచేయాలని సభ్యులకు పిలుపునిచ్చిన స్పీకర్ తమ్మినేని సీతారాం పొందూరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మొదటి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం సర్వసభ్య సమావేశం అజెండాలో పెట్టిన అంశాలు పౌర సరఫరా, వ్యవసాయం, విద్యాశాఖ, గ్రామీణ నీటిపారుదల, పంచాయతీ రాజ్, విద్యుత్, అంగన్వాడి, వెలుగు, ఉపాధి హామీ పథకం తదితర శాఖలతో పలు అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మండలంలోని 27 రైతు భరోసా కేంద్రాల ద్వారా 1770 క్వింటాల విత్తనాలు, 708 మెట్రిక్ టన్నుల యూరియా, 214 టన్నుల డి ఎ పి అందించామన్నారు ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత అధికారులపై ఉందని స్పీకర్ అన్నారు పార్టీ ఏదైనా ఎంపికైన అభ్యర్థులు ఈ సమావేశంలో గౌరవ సభ్యులని అన్నారు నిధులు గ్రామ ప్రాతిపదికన సమానంగా అందించాలని తద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు గౌరవ సభ్యులు సమావేశంలో ప్రశ్నలు అడగాలని



అదేవిధంగా ప్రజలకు మనం జవాబుదారీగా బాధ్యతలు పెరిగాయని బాధ్యతగా వ్యవహరించాలని సభ్యులనుద్దేశించి ఆయన అన్నారు సమాజంలో పౌర వ్యవస్థ చాలా బలమైనదని ఆ వ్యవస్థ మనల్ని గమనిస్తోందనీ దానికి జవాబు దరిగా ఉండాలని విధులు బాధ్యతగా సక్రమంగా నిర్వర్తించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీ శ్రీదేవి, జడ్పిటిసి లోలుగు కాంతారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్ ఎంపిటిసిలు, సర్పంచులు మరియు అధికారులు పాల్గొన్నారు

# ఉత్తమ సాహిత్యం తరతరాలు నిలిచి ఉంటుంది



- ఒక దేశ వైభవాన్ని, ఆ దేశ సాహిత్యం ప్రతిబింబిస్తుంది
- సమాజ హితాన్ని ఆకాంక్షించే విధంగా సాహిత్య సృష్టి జరగాలి
- మన సంస్కృతిని ముందు తరాలకు అందజేసే బలమైన వారధి మాతృభాషే
- తెలుగు మాత్రమే కాదు, ప్రతి మాతృభాషను కాపాడాలనేదే నా ఆకాంక్ష
- లిపి కూడా లేని కోయభాషలో బోధన దిశగా చొరవ తీసుకున్న ఏపీ విద్యాశాఖ ప్రయత్నం అభినందనీయం
- పిల్లలకు మాతృభాషను చేరవేసే ఉత్తమ పద్ధతులు అన్వేషించాలి
- పిల్లలకు అమ్మభాష వెలుగులు పంచే క్రమంలో వారి స్థాయికి ఎదిగి ఆలోచించాలి
- విశాఖ సాహితీ స్వర్ణోత్సవ సంచికను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



విశాఖపట్నం : సమాజ హితాన్ని కాంక్షించే ఉత్తమమైన సాహిత్యమే తరతరాలు నిలిచి ఉంటుందని గౌరవ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తెలిపారు. అందుకే రామాయణ, భారత, భాగవతాలు నేటికీ స్ఫూర్తిని పంచుతూనే ఉన్నాయని తెలిపారు. విశాఖపట్నానికి చెందిన సాహిత్య సంస్థ "విశాఖ సాహితీ" స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రవిశ్వకళా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలోని డా. వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో విశాఖ సాహితీ స్వర్ణోత్సవ సంచికను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. తాను ఎంతగానో అభిమానించే విశాఖ నగరంలో, మరింత అభిమానించే తెలుగు సాహిత్య కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్న ఆయన, కళలకు కాణాచి అయిన విశాఖ నగరంలో 50 సంవత్సరాలుగా సంస్కృతి, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న విశాఖ సాహితీకి అభినందనలు తెలిపారు.

ఒక దేశ వైభవానికి, పరిణితికి ఆ దేశ సాహిత్యమే ప్రతిబింబమన్న ఉపరాష్ట్రపతి, కవులు, రచయితలు, మేధావులు, విలేకరులు రాసే ప్రతి అక్షరంలోనూ సమాజ హితం ప్రతిబింబించాలని తెలిపారు. అందుకే భారత దేశాన్ని రామాయణ భూమిగా, వాల్మీకి భూమిగా పాశ్చాత్య రచయితలు సైతం అభివర్ణించారని తెలిపారు. సమాజ హితంతో కూడిన అక్షరాలే నిజమైన సాహిత్యమన్న ఉపరాష్ట్రపతి, ఏది హితం.. ఎవరికి హితం అనేది దేశాన్ని బట్టి, సంస్కృతిని బట్టి, సమాజం చెందే పరిణామాన్ని బట్టి మారుతుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా సాహిత్యంలో కూడా మార్పులు రావాలన్న ఆయన, ఇందు కోసం రచయితల చొరవ మరింత పెరగాలని సూచించారు. ముఖ్యంగా మన సంస్కృతిని ప్రతిబింబించే జానపద సాహిత్యాన్ని నిలబెట్టుకోగలిగితే, మన సంస్కృతిని కాపాడుకున్నట్లేనని తెలిపారు.

తెలుగు భాష ఎంతో ప్రాచీనమైనదన్న ఉపరాష్ట్రపతి, పటిష్టమైన భాషా సంపద, పుష్కలమైన సాహిత్య సంపద కలిగిన తెలుగు... మన మాతృభాష కావడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఎన్నో సాహితీ ప్రక్రియలు ఈ నేల వైభవాన్ని చాటిచెబుతున్నాయన్న ఆయన, వాటి ద్వారా మన సంస్కృతి ముందు తరాలకు అందుతుందని తెలిపారు. వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు, పండుగలు, అచార వ్యవహారాలు, వృత్తులు... ఇలా ప్రతి అంశాన్ని సాహిత్యం ప్రతిబింబిస్తుందన్న ఆయన, ఘనమైన సాహితీ సంపద ఉన్న తెలుగు భాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు



అందజేసినప్పుడే మన సంస్కృతి, సంప్రదాయాలు మనుగడ సాగించి, భవిష్యత్ తరాలను మేలైన మార్గంలో ముందుకు నడుపుతాయని సూచించారు.

తెలుగు భాష అభివృద్ధిని మాత్రమే తాను కోరుకోవడం లేదన్న ఉపరాష్ట్రపతి, అన్ని మాతృభాషలు తమ మనుగడను నిలబెట్టుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని 8 జిల్లాల్లో ఉన్న 920 పాఠశాలల్లో కోయ భాషలో ప్రాథమిక విద్యాబోధన చేస్తున్నారని తెలి ఎందో ఆనందించానన్న ఆయన, ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తెలిపానని, తెలుగు లిపి ద్వారా కోయ భాషను సంరక్షించే ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల చొరవను కచ్చితంగా అభినందించి తీరాల్సిందేని తెలిపారు. మాతృభాషను మాత్రమే నేర్చుకోమని తాను చెప్పడం లేదన్న ఉపరాష్ట్రపతి, మిగతా భాషలు నేర్చుకునే ముందు మాతృభాషలో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఇందు కోసం తల్లిదండ్రుల చొరవ మరింత పెరగాలని ఆకాంక్షించారు.

మాతృభాషలోని మాధుర్యాన్ని పిల్లలకు పంచడం ద్వారానే సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ సాధ్యమౌతుందన్న ఉపరాష్ట్రపతి, పిల్లల సాహిత్యం మీద రచయితలు దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పిల్లలకు తెలుగు భాషను, తెలుగు సంస్కృతిని అలవాటు చేసే విధంగా నూతన మార్గాల అన్వేషణ సాగాలన్న ఆయన, ఇలాంటి కార్యక్రమాలను ఓ పనిలాగా కాకుండా... ఆటపాటలతో సమానంగా పిల్లలకు అలవాటు చేయగలగాలన్నారు. శ్రీ చింతా దీక్షితులు, శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ లాంటి వారు ప్రత్యేకంగా పిల్లల కోసమే అందించిన సాహిత్యం గురించి ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, పిల్లలకు మన భాషలోని మాధుర్యాన్ని అందించేందుకు వారి స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉందని సూచించారు.

తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యాన్ని గడపగడపకూ చేరే వేసే ఆశయంతో 50 ఏళ్ళ క్రితం ప్రారంభమైన విశాఖ సాహితీ సేవలను అభినందించిన ఉపరాష్ట్రపతి, 1000కి పైగా సభలు నిర్వహించారని తెలిసి ఆనందం వ్యక్తం చేశారు. 1971లో విశాఖ సాహితీ ఉద్భవించిన నాటి నుంచి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా తెలుగు భాషా, సాహిత్య వారసత్వాన్ని సంరక్షించుకుంటున్న తీరు... ఔత్సాహిక రచయితలను ప్రోత్సహిస్తున్న తీరు... ముఖ్యంగా రచయిత్రులను ప్రోత్సహిస్తున్న తీరు... చర్చాగోష్ఠులు, ప్రచురణలతో సాహిత్యాన్ని ముందు తరాలకు అందజేస్తున్న తీరు ఆనందదాకయమని తెలిపారు. విశాఖ సాహితీ సంస్థలకు చెందిన సభ్యులు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను అందుకోవడం, సినిమా రంగంలో రచయితలు, నటులుగా స్థిరపడడం ముదావహమని పేర్కొన్నారు.

## సింహగిరి పై పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు

# జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన స్వరూపానంద స్వాత్మానంద స్వాములు







సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శుక్రవరంనాడు శారదా పీఠం స్వామీజీ స్వరూప నందేంద్ర మహా స్వామి శ్రీ స్వాత్మాత్మనంద స్వామి లు దర్శించుకున్నారు అనంతరం శ్రీ సింహగిరి శిఖరం పై శ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం లో పవిత్ర కార్తీక మాసం ప్రత్యేక ఉత్సవాలు శాస్త్రోక్తంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం లో శ్రీ శారదా పీఠం స్వామీజీ స్వరూప నందేంద్ర మహా స్వామి శ్రీ స్వాత్మాత్మనంద స్వామి ఉభయుల చేతుల మీదుగా అఖండ జ్యోతి ప్రజ్వలన చేసి శాస్త్రోక్తంగా ప్రారంభించారు కార్తీక మాసం నెల రోజులు పాటు క్షేత్ర పాలక శ్రీ త్రిపురాంతక స్వామి ఆలయం లో విశేష పూజలు నిర్వహించ అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల జాతక, నామ నక్షత్ర దోష నివారణ కోసం ఏర్పాటు చేసిన నక్షత్ర వనం స్వామీజి వార్ల చేతుల మీదుగా ప్రారంభం ఘనంగా ప్రారంభమయ్యింది అనంతరం త్రిపురాంతక స్వామి వారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ ఓ సుర్యకల ట్రస్టు సభ్యులు సూరి శెట్టి సూరిబాబు సిరిపురపు కృష్ణ ఇతర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు

## ఉప రాష్ట్రపతిని కలిసిన జేసీ వేణుగోపాల్ రెడ్డి, జివియంసి కమిషనర్



విశాఖపట్నం : జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ షాలు శుక్రవారం ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా విశాఖపట్టణం విచ్చేసి పోర్టు అతిథి గృహంలో బస చేసిన ఉప రాష్ట్రపతిని వారిద్దరూ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## జివిఎంసి కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

### స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు

విశాఖపట్నం : మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశను గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమని వెంకటేశ్వర రావు(జి.వి.) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గన్నమని వెంకటేశ్వర రావు పూల గుత్తి అందిస్తూ కమిషనర్ కు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం స్మార్ట్ సిటీ యొక్క అభివృద్ధిపై చర్చించారు.





## ఎక్కువ రాబడి వచ్చే పంటలను వేసే విధంగా గిరిజనులను ప్రోత్సాహించాలి

### - జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : గంజాయి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గంజాయి సాగును పూర్తిగా నాశనం చేసి ఆ గ్రామ ప్రజలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చే వ్యవసాయం చేసే విదంగా ప్రోత్సాహం కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబరులో గంజా క్రాప్ డిస్ట్రక్షన్ కో ఆర్డినేషన్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు జరుగుచున్నదని దానిని పూర్తిగా నాశనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు, మూడు పంచాయితీలలో నేలను పరిశీలించి అందుకు అనుగుణంగా పంటలను పండించేలా గిరిజనులను ప్రోత్సాహించాలన్నారు. గంజాయికి బదులుగా ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను పండించేలా వారిలో అవగాహన కలిగించాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చే పంటలను పండించేలా, అందుకు కావలసిన సౌకర్యాలను సమకూర్చుకొనేలా ఐ.టి.డి.ఎ. చర్యలు తీసుకోవాలన్నారు. బినామీలను, రవాణా చేస్తున్న వాహనాల యజమానులను గుర్తించి వారిపై చట్టరీత్యా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పోలీస్ సూపరింటెండెంట్ బి.కృష్ణారావు మాట్లాడుతూ లిక్కర్, బెల్టుషాపులు, నాటుసారా షాపులు లేకుండా మధ్యనిషేధిత రాష్ట్రంగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పోలసీని తీసుకురావడం జరిగిందన్నారు. పోలీస్, సచివాలయ సిబ్బంది, క్షేత్ర స్థాయిలో పని చేసే రెవెన్యూ, ఫారెస్టు, గ్రామ సర్పంచ్, గ్రామ వాలంటీర్లు నాటు సారా తయారు చేస్తున్న వారిని, ప్రాంతాలను గుర్తించి ఎస్.ఇ.బి., ఎక్సైజ్ అధికారులకు సమాచారాన్నిఅందిస్తే వారిపై దాడులు నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాల రెడ్డి, డ్వామా పి.డి. ఇ.సందీప్, ఎక్సైజ్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో రికార్డు స్థాయిలో తగ్గిన నిరుద్యోగం

- రాష్ట్రంలో 669.20 కోట్లతో వైఎస్ఆర్ ఫౌండేషన్ స్కూళ్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం
- నీటి వివాదాల పరష్కారానికి ఒడిషాతో జతదౌత్యం
- శాశ్వత గృహ హక్కు పథకం ద్వారా రాష్ట్రంలో 47.37 లక్షల మందికి లబ్ధి
- రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి అత్యాధునిక కంటివైద్యం
- దేశంలో 10 వేల ఎలక్ట్రిక్ స్టేషన్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఐఒసి
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిఎం అయిన తరువాత చేపట్టిన చర్యలు ఫలితంగా రాష్ట్రంలో ఉగ్యోగ, ఉపాది అవకాశాలు గణనీయంగా పెరిగాయని ఫలితంగా నిరుద్యోగం రికార్డు స్థాయిలో తగ్గిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2016 లో 17.9% ఉన్న నిరుద్యోగం ఈ ఏడాది అక్టోబర్ నాటికి 5.4 శాతానికి తగ్గిందని అన్నారు. వైద్యరంగంలోనూ 4 లక్షలకు పైగా పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో కొత్త విధ్యావిధానానికి ప్రబుత్వం శ్రీకారం చుట్టిందని ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ ఆర్ ఫౌండేషన్ స్కూల్ల ఏర్పాటుకు నిర్ణయించిందని అన్నారు. ప్రాధమిక పాఠశాలల ఆవరణలోనే అదనపు తరగతి గదులు నిర్మించి వాటిలో అంగన్వాడీ కేంద్రాలు తరలించి ఫౌండేషన్ స్కూల్లుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక్కోతగగతి గది రూ.10 లక్షల రూపాయల వ్యయంతో ఈ విధ్యా సంవత్సరంలో మెత్తం 6692 అదనపు తరగతులు నిర్మించేందుకు ప్రబుత్వం నిర్ణయించిందని అన్నారు. రూ 669.20 కోట్ల వ్యయంతో ఈ భవనాలు నిర్మించాలని ఏపి ప్రబుత్వం లక్ష్యంగా చేసుకుందని అన్నారు. దశాబ్దాలుగా ప్రక్క రాష్ట్రం ఒడిషాతో నెలకొన్న జలవివాదాల పరిష్కారంపై ప్రబుత్వం దృష్టి సారించిందని పోలవరం, జంఝావతి రిజర్వాయర్ ముంపు సమస్యల పరిష్కారంతో పాటు నేరెడి బ్యారేజి నిర్మాణం లక్ష్యంగా ఒడిషా సిఎం నవీన్ పట్నాయక్ తో చర్చించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 9న భువనేశ్వర్ వెళ్తున్నారని అన్నారు. శాశ్వత గృహ హక్కు పథకంలో బాగంగా రాష్ట్రంలో మెత్తం 47.37 లక్షల మంది లబ్ధిపొందనున్నారని నామమాత్రపు రుసుంతోనే పూర్తి స్థాయి హక్కులు పొందవచ్చని అన్నారు. భవిష్యత్ లోనూ లిటిగేషన్ లకు అవకాశం ఉండదని అర్హుల గుర్తింపు కొనసాగుతుందని అన్నారు.

రాష్ట్రంలో అంతర్జాతీయ అత్యాదునిక కంటి వైద్యం అందుబాటులోకి తేవాలన్న సిఎం జగన్ అబ్యర్ధనను స్పందించి ప్రఖ్యాత ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యం రాష్ట్రంలో అత్యాధునికి కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. అత్యాదునిక కంటి వైద్యం కోసం ఏ ఒక్కరూ పొరుగు రాష్ట్రాలకు వెల్లకూడదన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశమని, అన్ని అనాధ శరణాలయాలలోనూ చిన్నారులకు ఉచితంగా నేత్రపరీక్షలు, చికిత్సలు నిర్వహించనున్నారని అన్నారు. దేశంలో పదివేల ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని ఐఒసి ప్రకటించడం శుభపరిణామమని ఎలక్ట్రిక్ వాహణాలు ప్రవేశం దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మంచిదని అన్నారు. టాటా పవర్ ఇప్పటికే దేశంలో 1000 చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిందని గుర్తుచేసారు. భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వెహికిల్స్ దేనని అన్నారు. చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభ కనబర్చి, కాప్-26 సదస్సులో ఆకట్టుకునే ఉపన్యాసం ఇచ్చి దేశ ప్రతిష్టను పెంచిన తమిళ టీనేజర్ వినీష ఉమాశంకర్ కు అభినందనలు తెలియజేసారు. సోలార్ పవర్ తో నడిచే ఐరన్ బండిని తయారు చేసిన ఈ టీనెజర్ ప్రఖ్యాత ఎర్త్ షాట్ ప్రైజ్ గెలుపొందగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. పర్యావరణ హితానికై చేసిన నూతన ఆవిష్కరణకు ఈ గ్లోబల్ ప్రైజ్ అందిస్తారని అన్నారు.

## కాంట్రాక్టర్ సమస్యల పరిష్కారం

# దిశగా చర్యలు చేపడతా

### - జీవీఎంసీ కాంట్రాక్టర్లకు కమిషనర్ హామీ




విశాఖ సిటీ (కార్పొరేషన్) : జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశా తో జీవీఎంసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ కంట్రాక్టర్ల సమస్యలపై గౌరవాధ్యక్షులు కేకే రాజు సమక్షములో లిఖిత పూర్వకముగా మెమోరాండం ఇవ్వడము జరిగింది. కమిషనర్ వెంటనే సమస్యలపై చర్చించి త్వరలో సమస్యలకు పరిష్కారము చూపుతామని హామీ ఇచ్చారు.

అనంతరము కమిషనర్ ని సత్కరించడము జరిగినది. అనంతరము కార్యవర్గ సభ్యులు కమిషనర్ లక్ష్మీశ కి, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కేకే రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమములో గౌరవాధ్యక్షులు కేకే రాజు, అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ అధ్యక్షులు నారాయణ రెడ్డి, కన్వీనర్ గొంప చంద్రమౌళి, కార్యదర్శి రంధి సాధురావు, ఉపాధ్యక్షులు అప్పారావు , రామానాయుడు, పెద్దఎత్తున కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com